# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు


జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి


జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి హేమలత


జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో మహిపాల్‌రెడ్డి


జెండా ఆవిష్కరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి


జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ దేవేందర్


జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి


జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాసంఘాలు, ప్రజాసంస్థల్లో జాతీయజెండాలను ఎగురవేశారు. ఈమేరకు నర్సాపూర్ జూనియర్ సివిల్‌కోర్టువద్ద జూనియర్ సివిల్‌జడ్జ్ న్యాయమూర్తి ఎం.హేమలత జాతీయజెండాను ఎగురవేశారు. అదేవిధంగా నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ మహిపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయగా మండలప్రజాపరిషత్ కార్యాలయం లో జిల్లాఅధికారి శ్రీనివాసరావు, మండలరెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి, నర్సాపూర్ పోలీస్‌స్టేషన్లో సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగం, ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ గులాబ్ ముస్తఫా, వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఎడిఎ సంధ్యారాణి, ఐకెపి కార్యాలయం వద్ద ఎపిఎం సంగమేశ్వర్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ తారాసింగ్‌లు ఎగురవేయగా, చిన్ననీటిపారుదల శాఖ కార్యాలయంలో డి.బుజ్జిబాబు, ప్రభుత్వ, ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో, ప్రభుత్వ, వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండాలను ఎగురవేశారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు, సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎంపార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగవైభంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ దేవేందర్, తహసీల్దార్ రజని కుమారి, ఎంపిడివో షాజీలొద్దిన్, సిఐ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ బాలరాజు, ఎపిఎం రాములు, పిఎసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, ఎక్సైజ్ సిఐ నరేందర్‌రెడ్డి, ఇంచార్జి సహాయ వ్యవసాయసంచాలకులు రాజ్‌నారాయణ, వివిధపార్టీల నాయకులు తదితరులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** సంగారెడ్డి కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాప్రధానన్యాయమూర్తి జి.భవాని చంద్ర జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కె.జయంతి, రెండో అదనపు జిల్లా జడ్జి డాక్టర్ పిపి కృష్ణార్జున, నాలుగో అదనపు జిల్లా జడ్జి లావణ్య, ప్రధాన సీనియర్ సివిల్‌జడ్జి డివిఆర్ తేజో కార్తీక్, అదనపు సీనియర్ సివిల్‌జడ్జి దీప్తి, ప్రధాన జూనియర్ సివిల్‌జడ్జి అనిత, జూనియర్ సివిల్‌జడ్జి ధనలక్ష్మీ, మొబైల్‌కోర్ట్ టి.దుర్గారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, కోర్ట్‌సిబ్బంది పాల్గొన్నారు.

**టేక్మాల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా మండలకేంద్రమైన టేక్మాల్‌లో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల కార్యాలయాలముందు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ తులసిరాం, ఎస్ఐ రాజేష్, ఎంపిడిఓ రియాజోద్దిన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్, లైబ్రేరియన్ మురళి, సుధాకర్, సహకార సంఘం చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి, డిసిసిబి మేనేజర్, ఐకెపి ఎపిఓ, మండల వ్యవసాయాధికారి రాంప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, వైద్యాధికారి జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఎంపిడిఓ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న రమాదేవి

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల రెపరెపలు

**జోగిపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగిపేటలో వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతకు బహుమతులు అందచేయటంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జోగిపేట మున్సిపాలిటీలో కమిషనర్ రవీందర్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య, తహసీల్దార్ కార్యాలయంలో ఇంఛార్జ్ తహసీల్దార్ మధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి రమాదేవి, ఆర్డీవోకార్యాలయంలో ఆర్డీవో పాండు, జోగిపేట మున్సిఫ్ కోర్టులో జడ్జ్ మహ్మద్ అసదుల్లా షరీఫ్, టిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, బిజెపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ సుమన్, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు శివరాజ్, జోగిపేట ముదిరాజ్ సంఘంలో అధ్యక్షులు శివశేకర్ జెండాను ఎగురవేశారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

**మెదక్ టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మెదక్ పట్టణంలో...**

**మెదక్ టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని వివిధ వార్డులలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగర వేశారు. మిఠాయిలు పంచుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బిఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాత్మగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరవేశారు. బిజెపి జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి అధ్యక్షుడు వోల్టాస్ రాధమల్లేశం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘం మెదక్ పట్టణంలోని పురపాలక సంఘంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి అడిషనల్ కలెక్టర్ నాగేష్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు.

**అమీన్‌పూర్‌లో...**

**అమీన్‌పూర్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** అమీన్‌పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తుమ్మల రుశ్వంత్‌రెడ్డి, అధికారులు మహనీయుల చిత్రపటాల పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను మున్సిపల్ కమిషనర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

**అమీన్‌పూర్, ఆగస్టు 15(ప్రభాతవార్త) :** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నారాయణరెడ్డి కాలనీ, ఎన్ఆర్ఐ శ్రీనివాస్‌నగర్, బీరంగూడ శివాలయం శ్రీరోడ్‌కమాన్, ఇందిరమ్మ కాలనీలలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధాశ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో...**

**శివ్వంపేట, ఆగస్టు 15(ప్రభాతవార్త):** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శివ్వంపేటతోపాటు వివిధ గ్రామాలలో జాతీయజెండాను ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కమలాద్రి, పిఎసిఎస్ కార్యాలయం వద్ద పిఎస్ఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, పోలీస్ స్టేషన్‌వద్ద ఎస్సై మధుకర్‌రెడ్డి, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బుచ్చనాయక్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ సాయిసౌమ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం జెండాను ఎగరవేశారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఏఈఓ సుకుమార్


ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఏఈఓ సుకుమార్

**ఝరాసంగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** వ్యవసాయ విస్తీరణ అధికారిగా రైతులకు సేవలు అందిస్తున్న సుకుమార్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా, జిల్లా కలెక్టర్ జి ప్రావీణ్యాలు సుకుమార్‌కు ప్రశంసా పత్రం, ఉత్తమ అవార్డును అందించి అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సిఐ


సిఐ జక్కుల హనుమంతుకు ఉత్తమ అవార్డు అందచేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**న్యాల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు ఉత్తమ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ సికికి ప్రశంసా పత్రం అందచేసి అవార్డును ప్రధానం చేశారు. కార్యక్రమంలో టిజి ఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ జి ప్రావీణ్య, జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ తదితరులు పాల్గొని సిఐని ప్రత్యేకంగా అభినందించారు.

## పదో తరగతి టాపర్స్‌కి గోల్డ్ మెడల్స్

**జోగిపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:** గడిచిన విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరచిన జోగిపేట ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులైన మిత్ర-88 ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్స్ అందచేశారు. మొదటి స్థానాన్ని సాధించిన మనోజ్ మాందాపురంకు సార ప్రభాకర్ గోల్డ్ మెడల్‌ను అందచేయగా, సార శ్రీధర్ రూ.2500 నగదు బహుమానాన్ని అందచేశారు. అలాగే ద్వితీయ స్థానాన్ని సాధించిన ఎర్ర అరున్‌కుమార్‌కు సిల్వర్ మెడల్‌ను పి.జనార్దన్ అందచేయగా, రూ.2000 నగదు బహుమతిని టేక్మాల్ సత్యనారాయణలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర-88 అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అల్లె మహవీర్, మిత్ర బృందం సభ్యులు జగన్మోహన్‌రెడ్డి, రాజు గుప్త, అల్లె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఉమ్మడి మండల కేంద్రమైన వెల్దుర్తి వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం నాడు త్రివర్ణ పతకాలను నెరవేశారు. విద్యార్థులు గ్రామ పెద్దలు అధికారులు కలిసి మండలంలోని ప్రధానవీధుల గుండా తిరుగుతూ త్రివర్ణపతకాలను ఎగురవేశారు. వెల్దుర్తిలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బాల లక్ష్మి మాసాయిపేట మండలంలో తాసిల్దారు జ్ఞాన జ్యోతిలో త్రివర్ణ పథకాలను రిజర్వేషన్. అలాగే ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఉమాదేవి. విగ్నేశ్వర్లు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రాజు. సహకార సంఘం వద్ద చైర్మన్ అనంతరెడ్డి, వ్యవసాయ శాఖ వద్ద ఏవో యూసీ. త్రివర్ణ పథకాలను ఎగురవేశారు. గాంధీచౌక్ వద్ద మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి. ప్రభుత్వ పాఠశాల వద్ద హెచ్ఎం సాంబయ్య. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ శిరీష. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ శ్రీనివాసులు. త్రివర్ణ పతకాలను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో అధికారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేకనే దాడులు

**-నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**పెద్దశంకరంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు తమపై దాడులకు తెగబడుతున్నారని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు శుక్రవారం మాజీ ఎంపిపి జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు తనపై లేనిపోని అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారం మీ చేతుల్లోనే ఉంది కాబట్టి తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వహయాంలోనే ఈమండలంలో మినీ మార్కెట్‌యార్డ్, పలు సబ్‌స్టేషన్లు, ఫైర్‌స్టేషన్‌తోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జంగం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుపెరిగిన మంజీర..జలదిగ్బంధంలో దుర్గమ్మ..

**-సింగూరు నుండి 20వేల క్యూసెక్కుల నీరు విడుదల**
**-పరిస్థితి సమీక్షించిన కలెక్టర్ రాహుల్‌రాజ్**
**-దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా జడ్జి నీలిమ**

**పాపన్నపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మంజీర వరదలనేపథ్యంలో ఎలాంటి విపత్కరపరిస్థితులనైనా ఎదుర్కొంటామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రకటించారు. సింగూరు నుండి 20,265 క్యూసెక్కులనీటిని దిగువకువదలడంతో మంజీరవరదలు ఉధృతంగామారాయి. దీంతో మనపురం ఆనకట్ట పొంగిపొర్లుతుంది. దుర్గమ్మఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. శుక్రవారం ఏడుపాయల్లో పరిస్థితిని సమీక్షి ంచడానికి వచ్చిన కలెక్టర్ రాహుల్‌రాజ్ ఇరిగేషన్, పోలీసు, ఆలయ అధికారులతో మాట్లాడారు. మంజీరవరద ఉధృతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తుండాలని అధికారులకు సూచించారు. భక్తులెవరు మంజీరానదివైపు వెళ్లకుండా పటిష్టచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయం మనపురం ఆనకట్టవైపు ఎవరూవెళ్లకుండా స్టాపర్లు ఏర్పాటుచేయాలని సూచించారు. గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలన్నారు. పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆయనవెంట ఇరిగేషన్ అధికారులు, పావన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, పోలీసులు, ఆలయసిబ్బంది ఉన్నారు.

**దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా జడ్జి...**

జిల్లా న్యాయమూర్తి నీలిమ శుక్రవారం కుటుంబసభ్యులతో కలసి దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయమర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. రాజగోపురంలో ఏర్పాటుచేసిన ఉత్సవవిగ్రహానికి ఆమె పూజలుచేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి, శాలువాతో సత్కరించారు.

## ఘనంగా ప్రారంభమైన సౌరయాగ మహోత్సవం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సౌరయాగ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం అమ్మ వారిని మంజీర నదికి ఊరేగింపుగా తీసుకెళ్లి వరుణానయ కార్యక్రమం జరిపించారు. వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీమహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యావచనం పంచగ్వ రక్షాబంధనం పూజ కార్యక్రమాలు చేశారు. అరుణార్చనం, సూర్యనమస్కారాలు, శ్రీ సూర్య సహస్ర నామాచర వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 17వ తేదీ వరకు సూర్య యాగ మహోత్సవం జరుగుతుందని సిద్ధాంతి తెలిపారు.

## సేవను గుర్తించినప్పుడే బాధ్యత పెరుగుతుంది

**-వైద్య అధికారి మధుకర్, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు**

**గుమ్మడిదల, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యదినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించి సంగారెడ్డి జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గుమ్మడిదల మండలానికి సంబంధించిన అధికారులకు ఉత్తమ సేవ పురస్కారం శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో అందుకోవడం జరిగింది. అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి మధుకర్, వ్యవసాయంలో మండలంలోని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావును స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ, చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం జరిగింది.

## గద్వాల్ అనుకొని గజ్వేల్‌కు వచ్చిన వృద్ధుడు

**-బంధువులకు అప్పగించిన గజ్వేల్ సిఐ రవికుమార్**


వృద్ధుడు నాగప్పను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** గద్వాల్ అనుకొని గజ్వేల్‌కు వచ్చిన ఓ వృద్ధుడిని గజ్వేల్ సిఐ రవికుమార్ అతని కుటుంబసభ్యులకు అప్పగించిన సంఘటన ఇది. సిఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ జిల్లా దారూర్ మండలం రాయలపాడు గ్రామానికి చెందిన చిన్న నాగప్ప(70) అనే వృద్ధుడు మూడురోజుల క్రితం తనకొడుకుతోకలిసి కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. తన కొడుకు పేపర్లు మరిచిపోయాయని గ్రామానికి వెళ్ళి మళ్ళీ వస్తానని, రైల్వేస్టేషన్‌లో ఉండమని చెప్పి వెళ్ళాడు. కొడుకు రావడానికి ఆలస్యం అవుతుందని నాగప్ప రైల్వేస్టేషన్‌లో గద్వాల్ వెళ్లడానికి ఎలా వెళ్ళాలని అడగగా అదివిన్న వారు గజ్వేల్ అనుకొని బస్సు ఎక్కించారు. గజ్వేల్‌లో దిగిన నాగప్పకు ఏమీ అర్థంకాక అటూ ఇటూ తిరుగుతుండగా విధినిర్వహణలో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, కానిస్టేబుల్ సంతోష్‌లు అతని వద్దకు వెళ్ళి వివరాలు కనుక్కొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి ఆహారపానీయాలు అందజేశారు. అనంతరం అతనికొడుకు, బంధువులకు ఫోన్‌చేసి వివరాలు తెలుపగా శుక్రవారం వారు గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకోగా విచారణజరిపి నాగప్పను వారికి అప్పగించినట్లు సిఐ తెలిపారు. తనతండ్రిని క్షేమంగా అప్పగించిన గజ్వేల్‌పోలీసులకు నాగప్పకుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బైక్ దొంగను పట్టుకున్న పోలీసులు



పోలీసుల అదుపులో సైకిల్ మోటారు దొంగ దృశ్యం

**న్యాల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఇటీవల వర్షం కురుస్తున్న తరుణంలో వ్యవసాయ పొలం వద్దకు ద్విచక్ర వాహనం పోయే పరిస్థితి లేకపోవడంతో మండలంలోని గంగ్వార్ గ్రామానికి చెందిన నడిమిదొడ్డి అశోక్ తనకు చెందిన స్పెండర్ ప్లస్ (టిఎస్ 15ఎఫ్‌హెచ్ 8026)ను పొలం గట్టు వద్ద వలికి వ్యవసాయ పొలానికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తి బైక్‌ను దొంగిలించిన విషయం పాఠకులకు విధితమే. గురువారం ఎస్ఐ దోమ సుజిత్ వాహనాలను తనిఖీచేస్తున్నక్రమంలో అటుగా ద్విచక్రవాహనంపై వచ్చి అనుమానాస్పదంగా కానరావడంతో ఎస్ఐ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారింగా బీహార్ రాష్ట్రానికిచెందిన లక్ష్మన్‌గా పేర్కొంటూ కర్ణాటకలోని బీదర్ పట్టణంలోని ఓ కర్మాగారంలో పని చేస్తున్నట్లు, కూలీ డబ్బులు సరిపోక సైకిల్‌మోటారు దొంగలించినట్లు నిందితుడు పేర్కొన్నాడన్నారు. బైక్‌ను దొంగలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దోమ సుజిత్ వివరించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యదినోత్సవాన్ని జహీరాబాద్ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి గాయత్రి దేవి, మున్సిపల్, ఆర్డిఓ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, ఆర్‌డిఓ రామ్‌రెడ్డి, పోలీసు ఠాణాలో డిఎస్‌పి బి సైదానాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి దశరథ్, తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ దశరథ్

# పంటపొలాలకు పరిశ్రమ వ్యర్థజలాలు..

**-పరిశ్రమను మూసివేయాలని రైతుల ఆందోళన -మారని యాజమాన్య వైఖరి**


వ్యర్థ జలాలు వదులుతున్న దృశ్యం



పరిశ్రమ ముందు రైతుల ఆందోళన

**గుమ్మడిదల, ఆగస్టు 15, ప్రభాతవార్త:** వర్షంనీటితో బొంతపల్లి పారిశ్రామిక వాడలోని మైత్రిడ్రగ్స్ పరిశ్రమ వ్యర్థజలాలను వదులుతున్నారని పలుమార్లు పరిశ్రమయాజమాన్యానికి మొర పెట్టుకున్నప్పటికీ వినడంలేదని, శుక్రవారంకురిసిన వర్షానికి వ్యర్థజలాలను విచ్చలవిడిగా వదిలిపెట్టడంతో గుమ్మడిదలగ్రామానికి చెందిన రైతులు ఆగ్రహించి పరిశ్రమ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. పరిశ్రమ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఎండితో మా పంట చేనుల్లోకి వ్యర్థజలాలు వచ్చి పంట పూర్తిగా నష్టపోతున్నామని రైతులు రాతపూర్వకంగా వినతి పత్రం ఇచ్చినా, ఎలాంటి స్పందన లేకపోవడంతో రాత్రి కురిసినవర్షానికి వ్యర్థజలాలను వదిలిపెట్టడంతో తాము పలుమార్లు చెప్పినా పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆగ్రహంతో పరిశ్రమనుమూసివేయాలని పరిశ్రమ ఎదుట ఉదయం సుమారు 8గంటలనుండి 12గంటలవరకు నిరసన వ్యక్తంచేశారు. ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి కలుగజేసుకొని పరిశ్రమలోపలికి వెళ్దామనుకున్న రైతులను సంజాయించి నచ్చజెప్పి పరిశ్రమలోపలికి వెళ్లొద్దని ఆదే శాలు జారీ చేసినప్పటికీ రైతులు పరిశ్రమ ముందు నిరసనను కొనసాగించారు. అనంతరం వ్యర్థ జలాలు వదిలిపెడుతున్న పైపు గొట్టాల వద్దకు తహసీల్దార్ ఎం.పరమేశం రైతులతో కలిసి వెళ్లి పరిశీలించి ఆవ్యర్థజలాలను శాంపిల్ సేకరణ చేసి సంబంధితశాఖ పొల్యూషన్‌కంట్రోల్‌బోర్డ్ అధికారులకు పంపిస్తామని అనంతరం అందులో ఏమైనా రసాయన వ్యర్థజలాలు వర్షంనీటితోకలిపి వదిలినట్లయితే పరిశ్రమయాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. రైతులు వెంటనే సంబంధిత మండల అధికారుల భరోసాపై నిరసన విరమిస్తున్నామని తర్వాత కూడా ఇలాగే వ్యర్థజలాలను వదిలినట్లయితే రైతులకుటుంబాలతో కలిసి నిరవధిక సమ్మెకు దిగుతామని పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

**రైతులు గోపు థామస్‌రెడ్డి:**

పరిశ్రమపక్కన సుమారు20ఎకరాలు పంటపొలం ఉందని ఆ పంటచేనులలో వేసుకున్న పంటలను పూర్తిగా వ్యర్థజలాలతో నష్టపోతున్నామని పలుమార్లు కంపెనీయజమాన్యానికి మొరపెట్టుకున్నా, పట్టించుకోవడంలేదని, ఆగ్రహంతో మేము పరిశ్రమ ఎదుటకూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. పరిశ్రమకు కావలసి ఉంటే ఒక ఎకరంభూమిని ఇస్తామని చెప్పినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోకపోవడంతోపాటు వర్షంనీటితో పరిశ్రమ వ్యర్థజలాలను వదిలిపెట్టడం మానుకోవడంలేదని ఆవేదనవ్యక్తంచేశారు. వెంటనే పరిశ్రమను మూసివేయాలని మండల అధికారులకు మొరపెట్టుకున్నారు.

**రైతు రత్నాకర్‌రెడ్డి:**

సుమారు ఐదుసంవత్సరాల నుండి పంటపొలాల్లోకి హానర్, మైత్రిడ్రగ్స్ పరిశ్రమలనుండి రసాయన వ్యర్థజలాలు వర్షంనీటిలో వదిలిపెట్టడంతో పంటచేను పూర్తిగా నష్టపోతున్నాయని పరిశ్రమల యజమాన్యాలకు ఫిర్యాదులు చేసినా ఎటువంటి మార్పు రాకపోవడంతో పరిశ్రమముందు నిరసనలు కొనసాగించామని ఇలాంటిఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమ యజమాన్యాలు జాగ్రతలు తీసుకోవాలని లేనిచో పరిశ్రమలు మూతపడేంతవరకు రైతులతో కలిసి నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

**తహసీల్దార్ ఎం.పరమేశం:**

పరిశ్రమ ఎదుట రైతులు నిరసన తెలుపుతున్న విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ పరమేశం పరిశ్రమ వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులతో మాట్లాడుతూ పరిశ్రమ రసాయన వ్యర్థ జలాలు వర్షంనీటితో వదులుతున్నట్లయితే సంబంధితశాఖ అధికారులతోసంప్రతించి పరిశ్రమపై తగు చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించడంతో ఆందోళనవిరమించుకొని ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా జాగ్రతలు తీసుకోవాలని


స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## హైందవుల ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ

**గజ్వేల్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో హైందవ సోదరుల ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను ఆటోలపై ఏర్పాటుచేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ సోదరులు మాట్లాడుతూ ప్రజల్లో జాతీయభావం పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. జెండా ఆవిష్కరించిన అనంతరం ఉదయం అంగడిపేట హనుమాన్ దేవాలయం నుండి ఇందిరాపార్కు మీదుగా స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హైందవ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మండల కార్ యూనియన్ నూతన కమిటీ

**కోహెడ, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కోహెడ మండల కార్ యూనియన్ నూతన అధ్యక్షులుగా మంద శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవా ధ్యక్షులుగా బొమ్మగాని శివకుమార్‌గౌడ్, తిప్పారపు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బండ రాజశేఖర్, కోశాధికారిగా గద్దెల రమేష్, ఉపాధ్యక్షులుగా జాగిరి ప్రశాంత్, పెసరు సుధాకర్,నేరెళ్ల సదానందంలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గుగ్గిళ కపిల్, బండారి రవి, పైడి రమేష్, ఉప్పరపెల్లి సంపత్, కంకణాల సాయినాథ్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉత్తమ వ్యవసాయాధికారిగా వసంతరావు



ఉత్తమ వ్యవసాయాధికారి అవార్డు అందుకుంటున్న వసంతరావు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** మండల వ్యవసాయాధికారిగా యు.వసంతరావు కొంత కాలంగా రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ వ్యవసాయాధికారిగా అవార్డును మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ హైమావతి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వసంతరావు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు. అవార్డు అందించిన మంత్రికి, కలెక్టర్, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి

**దుబ్బాక(అక్బర్‌పేట భూంపల్లి) ఆగష్టు, 15 ప్రభాతవార్త :** అక్బర్‌పేట భూంపల్లి మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ నోముల మల్లికార్జున్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ సంతోష్‌కుమార్, రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు ఆరుట్ల నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు స్వామి, కార్యవర్గ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, పాల్గొన్నారు. దుబ్బాక మండ లంలోని తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ సంజయ్ కుమార్, దుబ్బాక పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ కళ్యాణ్ రమేష్‌కుమార్, దుబ్బాక సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**ఎబివిపి ఆధ్వర్యంలో...**


జెండాను ఆవిష్కరింస్తున్న ఎబివిపి నాయకులు

**దుబ్బాక(అక్బర్‌పేట భూంపల్లి) ఆగష్టు, 15 ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో చౌరస్తా వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దినేష్, విన్నూ, ప్రణయ్, విష్ణు, అరుణ్, అరవింద్, సంతోష్, రెహాన్, అనురాఘవ్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్సీ

**మర్కుక్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం అంగడికిష్టాపూర్ గ్రామంలోని గాంధీచౌరస్తాలో ఎంపి నిధులతో ఏర్పాటుచేసిన హైమాక్స్ లైట్లను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే అబద్దాలతో ప్రభుత్వం నడిపిస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధి, ప్రజా, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని, నేడు రైతాంగానికి యూరియా అందివ్వని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైఎస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మి రాములుగౌడ్, ఎంపిటిసి నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.


హైమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

# సిద్దిపేట జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


డిసిసి కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


బిజెపి కార్యాలయంలో...


లాల్ కమాన్‌పై మున్సిపల్ చైర్మన్...


కొమురవెల్లిలో మల్లికార్జున స్వామి కార్యాయలంలో...


జడ్పీ కార్యాలయం వద్ద కలెక్టర్...


చేర్యాలలో మున్సిపల్ కమిషనర్ నాగేందర్..


గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం వద్ద...


బిజెపి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


వర్గల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద....


జగదేవ్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు...


ఎర్రవల్లిలో...


ములుగు తహసీల్దార్ కార్యాలయం వద్ద...

**సిద్దిపేట అర్బన్/సిద్దిపేటరూరల్/కొమురవెల్లి/చిన్నకోడూరు నంగునూర్/బెజ్జంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

సిద్దిపేట జిల్లాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో కలెక్టర్ హైమావతి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సీపీ కార్యాలయం ఎదుట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్‌చంద్రబోస్, జడ్పీ కార్యాలయం ఎదుట జడ్పీ ఇన్‌చార్జి. జిల్లా కలెక్టర్ హైమావతి, మున్సిపల్ కార్యాలయంతోపాటు లాల్‌కమాన్ వద్ద మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు,కోర్టులో న్యాయమూర్తులు జెండాలను ఆవిష్కరించారు. ఏసీపీ కార్యాలయ ం ఎదుట ఏసీపీ రవీందర్‌రెడ్డి, ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆర్డీఓ సదానందం జెండాలను ఆవిష్కరించారు. డిటిఓ కార్యాలయం వద్ద ఆర్‌టిఎ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి జాతీయ జెండాను అవిష్కరించారు. అలాగే సిద్దిపేట వాసవీ, వాసవీవనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిటిజన్ క్లబ్‌లో అధ్యక్షుడు రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరిచారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూకుంట నర్సారెడ్డి జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, నాయకులు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, మిట్టపల్లి శ్రీనివాస్, జి.శ్రీనివాస్, మంజులరెడ్డి, గిరికొండల్ రెడ్డి, మంద పాండు తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ కార్యాలయంలో...**

పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ జెండాను ఎగురవేసి మహనీయుల పోరాటాలను కొనియాడారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్ పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో...**

బిజెపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, గుండ్ల జనార్దన్, గోనె మార్కండేయులు, తొడుపునూరి వెంకటేశం, సంతోష్, శ్రీనివాస్, ఉమాసురేష్‌రెడ్డి, పద్మ, లక్ష్మీ, వినోద, విజయ తదితరులు పాల్గొన్నారు.

**నంగునూరులో...**

మండలంలోని వివిధ గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నంగునూరులో ఎంపిపి కార్యాలయం వద్ద ఎంపిడివో వేణుగోపాల్, తహసీల్దార్ కార్యాలం ఎదుట తహసీల్దార్ సరిత, ఎంఇఓ కార్యాలయం ఎదుట ఎంఇవో దేశిరెడ్డి. సొసైటీ చైర్మన్లు కోల రమేశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, ఐకెపి కార్యాలయం ఎదుట అధ్యక్షురాలు లక్ష్మీ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పాలమాకుల, ముండ్రాయి, బద్దిపడగ, గట్లమల్యాల, మగ్దుంపూర్, వెల్కటూర్, నర్మెట్ట, అంక్షాపూర్, కొండం రాజ్‌పల్లి, వెంకటాపూర్‌లలో ఆయా గ్రామాల కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరులో మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడాయి. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడివో జనార్దన్, తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ సలీం మియా, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సైఫ్ అలీ, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం లక్ష్మయ్య, గ్రామ పంచాయతీల వద్ద కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు. అలాగే వివిధ కులా, యువజన సంఘాల వద్ద ఆయా సంఘాల అధ్యక్షులు జెండాలను అవ్కిరించారు.

**కొమురవెల్లిలో...**

కొమురవెల్లి గ్రామపంచాయతీ వద్ద కార్యదర్శి జెండాను ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దార్ నవ్య, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ రాజు, శ్రీమల్లికార్జునస్వామి కార్యాలయంలో ఈవో అన్నపూర్ణ, ఎంపిపి కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌శర్మ, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ జెండాలను ఆవిష్కరించారు. అలాగే మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల ఎదుట కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**బెజ్జంకిలో...**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు కుల సంఘాల వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడివో కడవెర్గు ప్రవీణ్, తహశీల్దార్ కార్యాయలం వద్ద తహశీల్దార్ చంద్రశేఖర్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ బోయిన సౌజన్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మయూరి, ఎఎంసి కార్యాలయంలో చైర్మన్ పులి కృష్ణ, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి సంతోష్, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను అవిష్కరించారు. గ్రామ పంచాయతీల వద్ద కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**శ్రీనిలయం ఓల్డ్ ఏజ్ హోంలో...**

సిద్దిపేట పట్టణంలోని భారత్‌నగర్ శ్రీనిలయం ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిజి అలయన్స్ గందె ఈశ్వర్ చరణ్ అలయన్స్ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఎల్ఎంఎఫ్ సర్టిఫికెట్స్, బ్యాడ్జీలు, కొత్తగా క్లబ్‌లో చేరిన వారికి సర్టిఫికెట్స్‌ను అందించారు. అనంతరం ఆయుర్వేద, హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అలయన్స్ ఆత్మరాములు, బాలచంద్రం, పెద్ది రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవిద్యారణ్య అవాస విద్యాలయంలో...**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడకపల్లి శ్రీ విద్యారణ్య అవాస విద్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం, శ్రీసరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి సాంబ శివరావు, ముంతపురి నారాయణ, బత్తుల నారాయణ, వీరారెడ్డి, నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఆర్ డిఐజిఐ స్కూల్‌లో...**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ ఎక్స్‌రోడ్డులో గల ఎస్ఆర్ డిఐజిఐ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ పి.సుదర్శన్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో చిన్నారులు దేశ నాయకుల వేషధారణలు, ఉపన్యాసలు, ఆటపాటలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాల మండలంలో...**

**చేర్యాల, ఆగసు 15, ప్రభాతవార్త:** మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణంలోని కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార, సంఘాల ఎదుట జాతీయ పతాకాన్ని ఘనంగా ఎగురవేశారు. చేర్యాల కోర్టులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కమ్ అసిస్టెంట్ సెషన్స్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి కార్యదర్శి మిలింద్ కాంబ్లే, తహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ దిలీప్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో సిఐ శ్రీను, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగేందర్, ఎంపిడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, వ్యవసాయ మార్కెట్‌లో వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ దేవేందర్ జెండాను ఘనంగా ఎగురవేశారు.కార్యక్రమాల్లో న్యాయవాదులు ఆరెల్ల వీరమల్లయ్య, తాటికొండ ప్రణిత్, పొన్నం సురేష్, మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, మాజీ ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, శివగారి అంజయ్య, కామల్ల అనిల్,ఆడెపు నరేందర్,మంగోలు చంటి, పచ్చిమడ్ల సిద్ది రాములు, మున్సిపల్ అధికారి కృష్ణ, ఆర్ఐ రాజేందర్ రెడ్డి, రవీందర్, బాలక్రిష్ణ తదితరులు ఉన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు, పట్టణ అధ్యక్షుడు కర్క తిరుపతిరెడ్డి, నాయకులు పూర్మ సంజీవ రెడ్డి, కొట్టె చంద్రమౌళి, కాశెట్టి పాండు, ఆవుశర్ల నర్సింహులు, ఆవుశర్ల రవి తదితరులు ఉన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్/గజ్వేల్ టౌన్/ములుగు/మర్కుక్/జగదేవ్‌పూర్/వర్గల్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో ఆర్డీఓ చంద్రకళ, మున్సిపల్ కోర్టు వద్ద జడ్జి మూల స్వాతి, గజ్వేల్ ఎసిపి కార్యాలయం వద్ద ఎసిపి నరసింహులు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ రవికుమార్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బాలకృష్ణ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, పద్మశాలి సంఘం కార్యాలయం వద్ద న్యాయవాది తలకొక్కుల రాజు, విశ్వకర్మ మనుమయ సంఘం వద్ద గడియారం వెంకట్‌చారి, మార్కెట్ కార్యాలయం వద్ద కార్యదర్శి జాన్‌వెస్లీ త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధానకార్యదర్శి నక్క రాములుగౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పండరి, మాజీ అధ్యక్షుడు పార్థసారధి, మున్సిపల్ మాజీచైర్మన్‌లు ఎన్‌సి.రాజమౌళి, గాడిపల్లి భాస్కర్, మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మాజీ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, మాజీ కౌన్సిలర్లు రజితగౌడ్, బాలమణి, తలకొక్కుల భాగ్యలక్ష్మి, గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బొగ్గుల చందు వివిధ సంఘాలనాయకులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాడి జశ్వంత్‌రెడ్డి, కుడిక్యాల రాములు, బండారు మహేష్, ఉప్పల మధుసూదన్, జనార్దన్, శ్రీనివాస్, మర్కటి ఏగొండ, కుమార్, రాజశేఖర్, భాస్కర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నరేష్, కృష్ణగౌడ్, ఉమ, సుమతి, మమత, వెంకటేష్‌గౌడ్, రాజు,అనిల్ పాల్గొన్నారు.

**కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో...**

గజ్వేల్ పట్టణంలోని కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాచారం ఆలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

**ములుగు మండలంలో...**

ములుగు మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ విజయ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ స్వర్ణకుమారి, వంటిమామిడి మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ విజయ మోహన్, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయంలో ఉప కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి, పిఎసిఎస్ కార్యాలయం ముందు డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించగా ఆయా గ్రామపంచాయతీలు, పాఠశాలలు, కార్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ రామచంద్రం, జిల్లా కో- ఆప్షన్ మాజీ సభ్యుడు సలీం, నాయకులు జుబేర్‌పాషా పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపిడిఓ అశోక్‌కుమార్, పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ దామోదర్, పలు కుల సంఘాలు, యువజన సంఘాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలను ఘనంగా ఆవిష్కరించారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ జె.కృష్ణారెడ్డి, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ రాంరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నిర్మల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన యువజన సంఘాలు, కుల సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, చూపరులను ఎంతగానో ఆకర్షింపజేశాయి.

**వర్గల్ మండలంలో...**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బాల్‌రాజు, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ, పిహెచ్‌సి వద్ద డాక్టర్ హరిత, గౌరారం పోలీస్‌స్టేషన్‌వద్ద ఎస్ఐ కరుణాకర్ రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అలాగే గ్రామాల్లోని గ్రామపంచాయతీలు, ప్రభుత్వ పాఠశాలలు, వివిధ యువజన, కుల సంఘాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొండపాక మండలంలో...**

**కొండపాక, అగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహంచారు. ఈ సందర్భంగా కొండపాక ఐఒసి ముందు తహసీల్దార్ వై. శ్యామ్, కొండపాక పిహెచ్‌సి ముందు డాక్టర్ శ్రీధర్, కుకునూరుపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ డి. సుజాత, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ రాం ప్రసాద్, కుకునూరుపల్లి పిహెచ్‌సిలో డాక్టర్ అఖిల, కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్‌తోపాటు అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద అయా గ్రామాల సెక్రటరీలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, యువజన సంఘాలు, ఆటో యూనియన్‌లు, కుల సంఘాలు జాతీయ జెండాను ఎగుర వేశారు. అదే విధంగా చిన్నకిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి పలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతతోపాటు, మండలంలో మొదటి రెండు స్థానాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు సూర్య రమ్యకు రూ။5 వేలు, కామొల్ల శరణ్యకి రూ॥ 1000, ప్రోత్సహక బహుమతిగా బిఆర్ఎస్ నాయకుడు బచ్చన్నగారి శ్రీకాంత్‌రెడ్డి అందించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్లే ఎరువుల కొరత

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు**

**నంగునూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మండలంలోని పాలమాకుల పిఎసిఎస్ వద్ద శుక్రవారం రైతులు యూరియా కోసం బారులు తీరారు. అటు వైపు వెళ్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు రైతుల వద్దకు వెళ్లి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే యూరియా కొరత మొదలైందన్నారు. యూరియా కోసం రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు చెప్పులు క్యూలో పెట్టి నిలబడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చేతగానీతనంతోనే ఎరువుల కొరత వచ్చిందన్నారు.బిఆర్ఎస్ హయాంలో ఏనాడు ఎరువుల కొరత రాలేదని గుర్తుచేశారు. రైతులకు సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బిజెపి ఎంపిలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి రాష్ట్రానికి సరిపడా ఎరువులు తేవాలన్నారు.ఆయన వెంట పార్టీ నాయకులు జావ శ్రీకాంత్‌రెడ్డి, రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, శ్రీనివాస్, రవి, పరమేశ్వర్,అశోక్‌కుమార్, వెంకటేష్, అంజయ్య తదితరులు ఉన్నారు. కాగా నాలుగు రోజులుగా ఎగువన కురిసిన వర్షాలకు అక్కన్నపల్లి చెక్ డ్యాం నిండి పోర్లుతుండడంతో హరీష్‌రావు గంగమ్మకు ప్రత్యేక పూజలుచేశారు. పెద్ద వాగుపై 9 చెక్ డ్యాంలు మత్తళ్ల దుంకడం సంతోషంగా ఉందన్నారు. కాగా అభివృద్ధి పనుల పేరిట అక్కన్నపల్లి మోయ తుమ్మెద పెద్దవాగు నుంచి ఇసుకను తరలించొద్దని రైతులు హరీష్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనుల పేరిట తహశీల్దార్, రాజగోపాల్‌పేట ఎస్ఐ కుమ్మక్కై ఇసుకను తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.ఈ ప్రాంతం నుంచి ఇసుకను తీయకుండా చూడాలని కోరారు.

**కాంగ్రెస్ సర్కారులో రాష్ట్రం దశా దిశా కోల్పోయింది...**

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం దశ, దిశా కోల్పోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయిబ్రాహ్మణుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని తెలిపారు. సిద్దిపేట అభివృద్ధిపై కాంగ్రెస్ సర్కారు చిన్న చూపు చూస్తుందన్నారు. రాబోయే రోజుల్లో తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని సిద్దిపేటను అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు యాదనరేందర్, పట్టణ అధ్యక్షులు కిషన్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు చంద్రం, వెంకటేశం, శంకర్, నాగరాజు,వినోద్, కనకబాబె.కిషన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్‌లో పద్మశాలి సంఘం భవనాన్ని హరీష్‌రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తానని తెలిపారు. కెసిఆర్ హయాంలోనే చేనేత రంగానికి న్యాయం జరిగిందన్నారు. సిద్దిపేటలో మగ్గం విగ్రహం ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న హరీష్‌రావు

## ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్



అదనపు కలెక్టర్‌లచే అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ ప్రభులు

**న్యాల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మండల తహసీల్దార్ ప్రభులుకు ఉత్తమఅవార్డును అదనపుకలెక్టర్‌లు బి.చంద్రశేఖర్, మాధురిలు ప్రశంసాపాత్రం అందించి అభినందించారు. ఉత్తమ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని తహసీల్దార్ ప్రభులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తంచేశారు.

## ఆకట్టుకున్న ఆపరేషన్ సింధూర్ చిత్రాలు




ఆపరేషన్ సింధూర్ చిత్రాల దృశ్యం

**సిర్గాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు పాఠశాల ఆవరణలో వేసిన ఆపరేషన్ సింధూర్ ముగ్గు ఆకట్టుకుంది. పాఠశాలలో ప్రత్యేక అధికారి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా లక్ష్మారెడ్డి



మంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జిహెచ్ఎం

**మునిపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
ఉత్తమ ప్యానెల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయులుగా ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఆయన ఉత్తమ ఆవార్డు అందుకోవడం పట్ల ఖమ్మంపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తంచేశారు. లక్ష్మారెడ్డి కృషితో తమ పాఠశాలవిద్యార్థులు చదువులో రాణిస్తున్నారన్నారు. తమ పాఠశాల ఉపాధ్యాయులకృషితో పదోతరగతిలో వందశాతం ఫలితాలు సాధించడమే గాకుండా నలుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్‌ఐటిలో సీట్లు సాధించారన్నారు. ఉత్తమఅవార్డు రావడంపట్ల గ్రామకాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ పారిశుధ్య కార్మికురాలిగా మల్కమ్మ



ఉత్తమ పారిశుధ్యకార్మికురాలిగా అవార్డు అందుకుంటున్న మల్కమ్మ

**సిర్గాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో పారిశుధ్య మహిళాకార్మికురాలిగా సేవలు అందిస్తున్న మల్కమ్మకు ఉత్తమ పారిశుధ్యకార్మికురాలిగా అవార్డు అందచేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మల్కమ్మకు డిపిఓ ప్రశంసాపత్రంతోపాటు అవార్డును అందచేశారు.

## ధనసిరిలో అమర జవాన్ స్థూపం ఏర్పాటు

### -స్థూపాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, మాజీ ఎంపి



అమరజవాన్ స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎంపిలు

**జహీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో ఏర్పాటు చేసిన అమర జవాన్ స్థూపాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, మాజీ ఎంపి బిబి పాటిల్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎంపిలు మాట్లాడుతూ దేశ సరిహద్దులో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జవానులు దేశానికి అందిస్తున్నసేవలు అమోఘమన్నారు. యువత జవాన్‌లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ధనసరిలో 80మందివరకు సైనికులుగా దేశసేవలో నిమగ్నమయి ఉండటం శుభపరిణామమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు విజయ్‌మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్‌చైర్మన్ మచ్చేందర్, రైల్వేబోర్డు సభ్యులు షేఖ్ ఫరీద్, బిజెపి నాయకులు గొల్ల భాస్కర్, సుభాష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, న్యాయవాది బి.గోపాల్, మాజీ సైనికులు, మాజీ సర్పంచ్‌లు రాజు, చిన్నరెడ్డి, మహిపాల్, అశోక్‌రెడ్డి, ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ అభివృద్ధికి ఆర్థికసాయం

**కొండాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
కొండాపూర్‌మండలపరిధిలోని చర్లగోపులారంగ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవంసందర్భంగా శుక్రవారం దైవసేవకులు నెహెమ్యా కుటుంబసభ్యులు అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాం, ఫ్రూట్స్ పంపిణీచేశారు. అదేవిధంగా అంగన్‌వాడీసెంటర్ అభివృద్ధికి పదివేల రూపాయలు అందజేశారు.

# గ్రామగ్రామాన మువ్వన్నెల జెండా రెపరెపలు



జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ఫర్వీన్ షేక్



జెండా ఎగురవేస్తున్న ఆర్‌టిసి డిపో మేనేజర్



జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి



కెమిస్ట్రీ భవనం వద్ద స్వాతంత్ర్య వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అశోక్



ఖమ్మంపల్లిలో జాతీయపతాకావిష్కరణ దృశ్యం



జెండా ఆవిష్కరిస్తున్న చిన్నమైల్ గోదావరిఅంజిరెడ్డి



జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విష్ణుసాగర్



జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అనుదీప్



జెండా ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ పాటిల్ క్రాంతికుమార్



జెండా ఆవిష్కరిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్



జెండా ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ మహేష్



జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిడిఓ శంకర్




జెండా ఆవిష్కరిస్తున్న ఎస్‌పి పరితోష్ పంకజ్



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు శ్రీనివాస్‌చారి




జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ ఆగమ సాయిచరణ్

**సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జాతీయజెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, డిసిసిబి వైస్‌చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు అక్కిమ్, పట్టణఅధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, పెరమళ్ళ నర్సింలు, మాజీ జడ్పిటిసి కొండల్‌రెడ్డి, పాండు, డా.శ్రీహరి, విఠల్, మాజీఎంపిపి యాదయ్య, మాజీ మార్కెట్‌చైర్మన్ ప్రభాకర్, మాజీ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్‌లు ఖాజా ఖాన్, ఎర్రోళ్ల చిన్న, అశ్విన్, యువనాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
హత్నూరమండలంలోని వివిధగ్రామాలలోగల ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో జాతీయజెండాలను ఎగురవేశారు. మండలకేంద్రమైన హత్నూరలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఫర్హీన్ షేక్, ఎంపిడివో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ స్వప్న, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీధర్‌రెడ్డి, మండల వనరులకేంద్రంలో ఎంఈఓ వెంకట నరసింహులుగౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీకార్యదర్శి మహేష్, గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్, ఇతర కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయజెండాలను ఎగురవేశారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు జాతీయజెండాలను ఎగురవేశారు.

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. వివిధ ప్రభుత్వశాఖల కార్యాలయాలతోపాటు ప్రైవేటు కార్యాలయాలలో, యువజన సంఘాలు, వివిధ రాజకీయపార్టీల ఆధ్వర్యంలో స్వతంత్రదినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

**నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో...**
సంగారెడ్డి నాయిబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, పట్టణ అధ్యక్షులు లకడారం మాణిక్ ప్రభు, వర్కింగ్‌ప్రెసిడెంట్ సాయినాథ్, కోశాధికారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**టిజి ఆర్టీసీ ఆధ్వర్యంలో...**
డిపోలో స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఎఫ్.రాజు, ఎస్‌టిఐ.సువర్ణ ఎఎంఎఫ్ అహ్మద్, లకరం, డిపో ఎడిసిలు, డ్రైవర్స్, కండక్టర్స్, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో...**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యాలయం, మార్క్స్‌నగర్ శ్రీనగర్ త్రివర్ణ పతాకం ఎగరవేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.ఎ.రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

**సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో...**
సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్లో స్వాతంత్ర్యదినోత్సవం నిర్వహించారు. వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని రామచంద్రాపురం డివిజన్‌పరిధిలోని జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జాతీయజెండా ఆవిష్కరించి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు పరమేష్‌యాదవ్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో...**

**జహీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జాతీయజెండాను ఆవిష్కరించి నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆత్మకమిటీ చైర్మన్ విజయకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అల్లాడి నర్సింలు, తంజిమ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, నాయకులు నామ రవికిరణ్, షేక్ ఫరీద్, యాకూబ్, మోహియుద్దీన్, అబ్దుల్లా, మాజీ సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

**భారతీనగర్ డివిజన్‌లో...**

**రామచంద్రాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి జాతీయజెండాలను ఆవిష్కరించారు. గీత భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల కార్యాలయం, కియా షోరూం, రామచంద్రారెడ్డి నగర్ కాలనీ, నెహ్రూ విగ్రహం వద్ద, మ్యాక్ సొసైటీ, ఈఎస్ రోడ్డులో వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాలను ఎగురవేశారు.

**సంగారెడ్డి మున్సిపాలిటీలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం కెమిస్ట్రీభవనంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల సంతోష్‌కుమార్, టౌన్ ప్రెసిడెంట్, దశరథ, కార్యదర్శి శశికాంత్‌చందన్ కోశాధికారి కల్పగూరు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో...**

**కొండాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో,పాఠశాలలలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ అశోక్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మునిపల్లిలో...**

**మునిపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మునిపల్లి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగాజరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలలో, వివిధ ప్రైవేటు సంస్థలలో త్రివర్ణపతాకాలను ఎగురవేశారు. తహసీల్దారుకార్యాలయంలో తహసీల్దారు గంగాభవాని, ఎంపిడిఓ హరినందన్‌రావు, ఎంఇఓ భీంసింగ్, వైద్యాధికారి,బుధేరా పోలీసుస్టేషన్‌లో ఎస్సై రాజేష్‌నాయక్, కళాశాలల్లో ఆయాప్రిన్సిపాళ్లు ప్రాథమిక,ప్రాథమికోన్నత,జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లోప్రధానోపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు త్రివర్ణపతకాలను ఎగురవేశారు.

**బిజెపి జిల్లా కార్యాలయంలో...**

**సంగారెడ్డిటౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరిఅంజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మనూర్‌లో...**

**మనూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మనూర్‌తోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీసుఠాణాలో ఎస్ఐ కోటేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ విష్ణుసాగర్, ఎంపిడిఓ చంద్రశేఖర్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎఓ మహేష్‌చౌహాన్, ఎఈఓ సంగమేశ్వర్, ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్, వార్డెన్ రాజిరెడ్డి, డాక్టర్ నర్సింగ్‌చౌహాన్, ఎపిఎం అంతయ్య, ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న, హెచ్ఎంలు రాజు, సుజాత, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషిలు జెండాలను ఆవిష్కరించారు. ఆయాకార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాయిలు, అంజయ్య, మోహన్‌రెడ్డి, సిహెచ్ సతీష్, రాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పుల్‌కల్‌లో...**

**పుల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
పుల్‌కల్, చౌటకూరు మండలకేంద్రాలతోపాటు ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయాగ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ ఆనందమేరి, ఎస్ఐ విశ్వజన్, ఎస్సై ఇందిర, బిసి,ఎస్సి వసతిగృహాలు, ఆదర్శపాఠశాల, గురుకుల పాఠశాలలవద్ద వార్డెన్‌లు, ప్రిన్సిపాల్‌లు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అనుదీప్, ఎంపిడిఓ శంకర్, ఆయూష్, డాక్టర్లు సబిత, విశాల్, హెచ్ఎం అనురాధ, సిపిఎస్‌లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగరేశారు. ఎఓలు చైతన్య,ప్రవీణ,సుల్తాన్‌పూర్‌జెఎన్టీయు ఇంజనీరింగ్‌కళాశాల ప్రిన్సిపాల్ జి.గుగులోత్ నరసింహ, పంచాయతీకార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు. ఆయాకార్యక్రమాల్లో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రమోద్, ఉపాధ్యాయులు సి.మోహన్‌రెడ్డి,భాస్కర్,రవీందర్,ఆయూష్ ఫార్మసిస్టు తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**

**ఝరాసంగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవం ఝరాసంగంతోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్, మండలపరిషత్, పోలీసుఠాణా, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, రైతువేదికలు, విద్యుత్‌సబ్‌స్టేషన్‌ల వద్ద బాధ్యులు జెండాలను ఆవిష్కరించారు. ఆయాకార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్‌లో...**

**సిర్గాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
సిర్గాపూర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు.

**పోలీసుఠాణాలో...**

**సిర్గాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
సిర్గాపూర్‌లోని పోలీసుఠాణాలో ఎస్ఐ మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ శివకృష్ణ, ఎంపిడిఓ మహేశ్వరరావు, పోలీసుఠాణాలో ఎస్ఐ రామకృష్ణ, ప్రిన్సిపాల్ హనుమంతరావుపాటిల్ జాతీయజెండాలను ఆవిష్కరించారు. గాయత్రిపాఠశాల విద్యార్థులుచేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఎన్‌కెఎల్ పి-1: న్యాల్‌కల్‌లో తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**న్యాల్‌కల్‌లో...**

**న్యాల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవం న్యాల్‌కల్‌తోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పోలీసుఠాణా,పిజికళాశాల, వ్యవసాయపరిశోధనకేంద్రం, సొసైటీకార్యాలయాలు,విద్యుత్‌సబ్‌స్టేషన్‌లు,రైతువేదికలు ప్రయివేటు పాఠశాలలవద్ద బాధ్యులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో డిప్యూటీతహసీల్దార్ రాజిరెడ్డి, సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ దోమ సుజిత్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, సొసైటీచైర్మన్‌లు సిద్దిలింగయ్యస్వామి, ఎక్కెల్లి జగన్నాథ్ రెడ్డి, మాజీసర్పంచ్‌లు,నాయకులు,విద్యార్థులు,ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డిటౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎస్‌పి పరితోష్ పంకజ్ జాతీయజెండాను ఆవివష్కరించారు.

**ఉత్తమసేవాపతకాలు...**
డిసిఆర్‌బి ఎస్ఐ కె.అంజిరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ పి.సుదర్శన్‌లుఉత్తమసేవాపతకాలను,ఇన్స్‌పెక్టర్ వి.శివకుమార్, ఎస్ఐలు వై.బక్కయ్య, బి.విశ్వనాథం, ఎ.యాదగిరి, కె.నాందేవ్, యం.దర్శ, యం.లక్ష్మణ్, సయ్యద్ అబ్దుల్, ఎ.భాగ్యంగౌడ్, హెడ్‌కానిస్టేబుల్‌లు వి.సుదర్శన్, అబ్దుల్ రఫీక్, సిహెచ్.సాయిలు, వి.శంకర్, కానిస్టేబుల్ అబ్దుల్ బారీ సేవాపతకాలను అందుకున్నారు.

**జిల్లా ఆయుధాగారంలో...**
ఆయుధాగారంలో ఎఆర్ డిఎస్‌పి నరేందర్ జాతీయ జెండాను ఎగరేసి వేడుకలనుజరుపుకున్నారు. కార్యక్రమాల్లో ఆర్ఐలు రాజశేఖర్‌రెడ్డి, రామరావ్, డానియెల్, అడ్మినిస్ట్రేట్ అధికారులు ఇ.కళ్యాణి, పోలీసు అధికారులు సత్తయ్యగౌడ్,వేణుగోపాల్‌రెడ్డి,ఎ.నరేందర్,కిరణ్‌కుమార్, రమేష్,ప్రవీణ్‌రెడ్డి,అశోక్,మోహనప్ప పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**

**సదాశివపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
సదాశివపేటలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పోలీసుస్టేషన్‌లో సిఐ, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, చేనేతభవనముందు అధ్యక్షుడు చింతా ఆనంద్ జాతీయ జెండాలు ఎగురవేశారు. స్థానిక టిజిఎఫ్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ప్రజాశక్తిపార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిజిఎఫ్ రాష్ట్రసలహాదారు శివకుమార్, జిల్లాకార్యదర్శి నవీన్, మైనారిటీసెల్ అధ్యక్షులు ఖదీర్, నాయకులు లక్ష్మణ్ ప్రజాపతి, రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
కొల్చారం మండలవ్యాప్తంగా స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలలో ఆయా అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్లో ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపిడిఓ ఉన్నిసాబేగం, ఎవో శ్వేతకుమారి, వైద్యాధికారి రమేష్, వార్డెన్ ఉమా, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ అరిగే రమేష్‌కుమార్, తదితరులు జాతీయజెండాను ఆవిష్కరించారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
వ్యవసాయ మార్కెట్‌కమిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చైర్మన్ ఆగమ సాయిచరణ్ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ సిబ్బంది, డైరెక్టర్లు సుజాత, శంకర్ పాటిల్, మల్‌రెడ్డి, అశోక్, శేఖర్, జఫ్ఫార్, కాంగ్రెస్ నాయకులు మర్చెంట్ అసోసియేషన్ సభ్యులు ఎంపిడిఓ చంద్రశేఖర్, సిఐ రేణుకరెడ్డి, ఎస్ఐ శంకర్, ఎంఈఓ ధనుంజయ్, డాక్టర్ సారిక, ప్రిన్సిపాల్ సత్తయ్య, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, హెచ్ఎం పిచ్చయ్య. తదితరులు జాతీయజెండాలను ఆవిష్కరించారు.